జగనన్న సురక్షతో సమస్యలకు చెక్


నాయుడుపేట టౌన్: మాట్లాడుతున్న చైర్ పర్సన్ దీపిక, చిత్రంలో కమిషనర్ శ్రీనివాసరావు

నాయుడుపేటటౌన్: జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక అన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద మంగళవారం గరిడీవీధి, శంకరాపురం, గిండివారితోట,భూపయ్యకాలనీ సచివాలయా ల పరిధిలోని వలంటీర్లుకు జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్ర తి ఇంటినీ జల్లెడ పట్టి, ప్రజల సమస్యలను గుర్తించాలన్నారు. కమిషనర్ శ్రీనివాసరా వు, జేసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్, ఎంఎల్‌ఓ షరీఫ్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంబాయి చెంచయ్య, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మ న్ గంధవల్లి సిద్ధయ్య, కౌన్సిలర్లు పాపాడి చంద్రారెడ్డి, షేక్ షబ్బీర్, కన్మణి, సాధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా జగనన్న సురక్ష సర్వే

సైదాపురం: సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు బాధ్యతగా ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష సర్వే చేపట్టాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని చాగణంలో సర్పంచ్ పెంచలయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

జగనన్న సురక్ష ప్రారంభం

చిల్లకూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేలా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారు లు మండలంలోని బల్లవోలు, ఉడతావారిపాళెం సచివాలయాల పరిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని డీఎల్‌పీఓ వెంక టరమణ, ఎంపీడీఓ నిర్మలాదేవి పర్యవేక్షించారు. బల్లవోలులో ఓ కౌలు రైతుకు వీఆ ర్వో శ్యామ్ చేతుల మీదుగా గుర్తింపు కార్డు ను అందజేశారు.

సమర్థవంతంగా నిర్వహించాలి.

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సు రక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఎల్‌ఓ గోపీకృష్ణారెడ్డి తెలిపారు. బాలాయపల్లి మండలంలోని వెంగ మాంబపురం, కయ్యూరు, కోటంబేడు, నిడిగల్లు, పెరిమిడి, ఊట్లపల్లి సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమా వేశం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ టీ వెంకట బంగారు ప్రసాద్ చౌదరి పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కోట: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ శేషయ్య కోరారు. కొత్తపట్నం సచివాలయం వద్ద వలంటీర్లు, గృహసారథులకు శిక్ష ణ కార్యక్రమం నిర్వహించారు. జేసీ ఎస్ మండల కన్వీనర్ మొబీన్‌బాషా, ఉపసర్పంచ్ యా ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు. సిద్ధవరం సచివాలయంలో వలంటీర్లు, గృహసారథులకు జగనన్న సురక్ష అమలుపై శిక్షణ నిర్వహించారు. డీ ధృవకుమార్‌రెడ్డి, రామయ్య, కార్యదర్శి అల్లాభక్షు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం

తడ: అర్హత కలిగిన ప్రతి సమస్యకూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుందని ఆ కార్యక్రమం నియోజకవర్గ ప్రత్యేకాధికారి బీ దశరథరామిరెడ్డి తెలిపారు. మంగళవారం తడ, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో పర్యటించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ జయజరావు, డీటీ శరత్‌కుమార్, ఆర్‌ఐ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.




సైదాపురం: ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ, వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): మాట్లాడుతున్న ఎంఎల్‌ఓ గోపీకృష్ణారెడ్డి, తడ: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి దశరథరామిరెడ్డి

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు


లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 4వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్థానికులను సంక్షేమ పథకాల అందుతున్నాయా? లేదా అని ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎం ఆదినారాయణ, పార్టీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎన్ సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ డీ శారద, జేసీఎస్ కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ వహిద, ఎం జానకిరామ్, ఏ శ్రీనివాసులు, శివయ్య, నాయకులు ఆవుల గోపాల్, డీ బాలకృష్ణ పాల్గొన్నారు.

నక్కకీ.. నాగలోకానికున్నంత తేడా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు (చిట్టమూరు): ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు జగన్‌మోహన్‌రెడ్డి నాడు చేపట్టిన పాదయాత్రకు, ప్రస్తుతం లోకేష్ యువగళం పాదయాత్రకు నడుమ నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా కన్పిస్తోందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఎద్దేవా చేశారు. చిట్టమూరు మండలంలోని జంగాలపల్లెలో స్థానిక నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నాడు జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర జన సంద్రంలా ఉండేదన్నారు. ప్రస్తుతం లోకేష్ చేస్తున్న యువగళంలో కేవలం వాహనాలు తప్ప, జనాలు కన్పించడం లేదని, ఆ ఉన్న వారు కూడా ఇతర ప్రాంతాల నుంచి తరలించిన వారేనన్నారు. దీన్ని బట్టే ఏ నాయకుడైతే ప్రజల్లోంచి వస్తాడో..వారికే జనాదరణ ఉంటుందేగానీ, లోకేష్ లాంటి వారికి రాదన్నారు. సర్పంచ్ జే సుబ్బయ్య, మెట్టు ఎంపీటీసీ సభ్యుడు శ్రీహరిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీ రమణయ్య, డీ సుధాకర్‌రెడ్డి, రహమాన్, సురేంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, వెంకటయ్య, చంద్ర పాల్గొన్నారు.

మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న ఆటో


డ్రైనేజీ కాలువలో పడిన ఆటో

వెంకటగిరిరూరల్: ముందుగా వెళుతున్న మోటారు సైకిల్‌ను వెనుకవైపు వస్తున్న ఆటో అదుపుతప్పి ఢీకొంది. ఈ ఘటన పట్టణంలోని గురుకుల పాఠశాల వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. డక్కిలి మండలానికి చెందిన గురువయ్య తమ కుమార్తెను మోటారు సైకిల్‌లో తీసుకెళ్లి, గురుకుల పాఠశాలలో వదిలి తిరిగి క్రాస్‌రోడ్డు వైపు వస్తున్నారు. వెనుక వస్తున్న పట్టణానికి చెందిన బాషా ఆటో అదుపుతప్పి ఢీకొంది. దీంతో మోటారు సైకిల్, ఆటో సమీపంలోని డ్రైనేజీ కాలువలో పడిపోయాయి. ఈ ఘటనలో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి వారిని బయటకు తీశారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం


లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట రూరల్: నిరుపేదల సంక్షేమమే జగనన్న లక్ష్యమని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే అందరికీ సంక్షేమం అందిందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. కడపత్ర పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, లబ్ధిదారులకు వివరించి బుక్‌లెట్‌లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిందేమి లేదని, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజలకు అని సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికీ మంచి చేస్తున్న జగనన్నకు మరోసారి సీఎంగా అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి , ఎంపీటీసీ సభ్యురాలు అరుణ, వైస్సార్‌సీపీ నాయకులు జెట్టి వేణు, చిలకా యుగంధర్ పాల్గొన్నారు.

దాడి..యువకుడికి గాయాలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని సీఎస్‌తేజ సెంటర్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం శ్రీధర్ అనే యువకుడిపై ఎస్‌ఎస్‌ఆర్ కాలనీకు చెందిన ముగ్గురు యువకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. స్థానికుల కథనం మేరకు.. ఓజిలి మండలం గ్రద్దగుంట గ్రామానికి చెందిన ఏ శ్రీధర్ అనే యువకుడు కూలి పనికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో ఆటో ఎక్కేందుకు సీఎస్ తేజ సెంటర్ వద్ద నిలుచున్నాడు. ఎస్ఎస్ఆర్ కాలనీకి చెందిన ముగ్గురు యువకులు శ్రీధర్‌ను అడ్డగించి, నగదు ఇవ్వమని దౌర్జన్యం చేశారు. తన వద్ద డబ్బులు లేవని శ్రీధర్ చెప్పడంతో ఆగ్రహించిన వారు శ్రీధర్ చేతిలో ఉన్న ఇనుపరాడ్డుతో తలపై కొట్టి గాయపరిచారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, దాడికి ప్పాడిన వారిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం


పనులను పరిశీలిస్తున్న పీడీ

పెళ్లకూరు: ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జీలపాటూరులో ఉపాధి పనుల్లో భాగంగా చేస్తున్న పంట కాలువ పనులను ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువులు, గుంతలు, కాలువల్లో పూడికతీత, పిచ్చి మొక్కలు, గడ్డి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఏపీఓ దయానంద్, ఎఫ్‌ఏ సుబ్రమణ్యం ఉన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు

గూడూరురూరల్: ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ హెచ్చరించారు. ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు గూడూరు మండలంలో రూ.6,83,24,977తో చేపట్టిన 594 పనులకు సంబంధించి డీఆర్పీలు తనిఖీలు చేసి, అవినీతిని బయటపెట్టారు. సామాజిక తనిఖీ ప్రజావేదికకు హాజరైన డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ డీఆర్పీలు అందించిన నివేదికలను పరిశీలించారు. అవకతవకలు జరిగిన చోట క్షేత్రసహాయకులు, టీఏలు, ఈసీలకు జరిమానాతోపాటు రికవరీలకు ఆదేశించారు. దీంతో వారి వద్ద నుంచి రూ.1,24,863 రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ వేణుగోపాల్, ఎస్ఆర్పీ ఆవులయ్య, గూడూరు జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, డీవీఓ భాగ్యలక్ష్మి, ఏపీడీ వరప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ మురళీకృష్ణ, ఏపీఓ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో యువగళం పాదయాత్ర

వాకాడు: టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం రాత్రి చిట్టమూరు నుంచి వాకాడుకు చేరింది. చిట్టమూరు, వాకాడు బీసీ కాలనీ, హరిజనవాడ మీదుగా అశోక్ స్తంభం కూడలికి చేరింది. అక్కడి నుంచి కోట మండలానికి బయలుదేరి వెళ్లింది.

కోట మండలంలోకి..

కోట: లోకేష్ పాదయాత్ర మంగళవారం రాత్రి 9.30 గంటలకు కోట మండలంలోకి ప్రవేశించింది. వాకాడు స్వర్ణముఖి బ్యారేజీ దాటిన తరువాత కోట మండలంలోని రంగన్నగుంట, వెంకన్నపాళెం వద్ద టీడీపీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు. కోటక్రాస్‌రోడ్డులో రాత్రి విడిదికి నాయకులు ఏర్పాట్లు చేశారు.

క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి చర్యలు


విద్యార్థులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దొరవారిసత్రం: సర్వసభ్య సమావేశంలో ఎదురైన ప్రతి సమస్యనూ పరిష్కారించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ తెలిపారు. దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత జగనన్న ఆణిముత్యాలు అవార్డులు పొందిన బీసీ గురుకులం, ఆదర్శపాఠశాల, కేజీబీవీ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతి కింద ఒక్కొక్క విద్యార్థి రూ.2 వేలు నగదు అందజేశారు. విద్యుత్ శాఖ పరంగా పలు సమస్యలు ఉన్నట్లు కొందరు సర్పంచ్‌లు తెలిపారు. ఈ సమస్యలపై స్పందించిన ట్రాన్స్‌కో ఏఈ జగదీష్ సభ్యుల నుంచి ఎదురైన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కింద ఇప్పటికే ఏడు గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామని తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. ఈసమావేశంలో అధికారులు మనోజ్, శ్రీదేవి, ఫిరోజ్‌బాషా, చైతన్య, కిరణ్, యామిని పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుగా వినియోగించాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఈ, ఈఈ తదితరులు

గూడూరు: విద్యుత్‌ను పొదుపుగా వినియోగించి, భావి తరాలకు కొరత లేకుండా అందించాలని ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటసుబ్బయ్య కోరారు. పట్టణ సమీపంలోని ట్రాన్స్‌కో డివిజనల్ కార్యాలయంలో జాతీయ ఇంధన భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఇంధన భద్రతా వారోత్సవాలు జూలై నెల 2వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఇస్మాయిల్, డీఈ ప్రసాద్, వరప్రసాద్, నాగేశ్వరరావు, ఆశాలత, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సంయుక్త

నాయుడుపేట: బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పీ సంయుక్త అన్నారు. పుదూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో మంగళవారం జడ్జి సంయుక్త అధ్యక్షతన న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు హక్కులు–చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీఎస్‌కే కిషోర్, న్యాయవాదులు ఎం సోమశేఖర్, దశయ్య మొదలియార్, హరినాథ్ రెడ్డి, పీ చెంగయ్య, సురేష్, కిరణ్, మాధవి, ప్రిన్సిపల్ రూల్ రోమాల పాల్గొన్నారు.


గూడూరు మున్సిపల్ కమిషనర్ బదిలీ

గూడూరు: మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న తోట సాయినాథ్‌ను కోఆపరేటివ్ సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో వేకెన్సీలో ఉన్న ఎం వెంకటేశ్వర్లును నియమిస్తూ ఈ నెల 26వ తేదీన కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ నుంచి ఉత్తర్వులు అందాయి.

నిర్దేశిత కూలి అందేలా చూడండి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకం పనులకు వచ్చే కూలీలకు రోజూ ప్రభుత్వం నిర్దేశించిన రూ. 272 వేతనం అందేలా పనులు చూపాలని తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సూచించారు. మండలంలోని తిప్పగుంటపాళెంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉపాధి ఏపీఓ గిరిబాబు పాల్గొన్నారు.

ఇనుప దుకాణంలో మంటలు



కోట: క్రాస్‌రోడ్డులోని గౌస్‌బాషాకు చెందిన పాత ఇనుప సామాన్ల దుకాణంలో మంగళవా రం మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పెద్దపెద్ద శబ్దాలతో పొగ అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న కోట ఫైర్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.2లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

తాళ్లమ్మకు విశేష పూజలు



డక్కిలి: మండలంలోని దగ్గవోలు గ్రామ దేవత తాళ్లమ్మకు మంగళవారం విశేష పూజలు చేశారు. నూతనంగా అమ్మవారికి ఆలయం నిర్మించిన సందర్భంగా కుంభాభిషేక ఉత్సవాల్లో భాగంగా పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank
గూడూరు బ్రాంచ్-2
13/126, గంగమ్మ గుడి ఎదురుగా, రాజ వీధి, గూడూరు-524101, తిరుపతి జిల్లా. (ఆం.ప్ర). ఇ-మెయిల్: ubin0545295@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible] తేది.04.03.2023 న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. [illegible] రూ.20,78,207.60 పై [illegible] తేది.22.06.2023 న [illegible] సెక్షన్ 13(8) లోని [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible] నెం.673/2020 తేది.19.02.2020 [illegible]

తేది : 22.06.2023
ప్రదేశం : గూడూరు
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గూడూరు బ్రాంచ్-1

కెనరా బ్యాంక్ Canara Bank నెల్లూరు మెయిన్ బ్రాంచ్ (0628), జొన్నలగడ్డ వారి వీధి, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 0861-2326537

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ వర్షిత ట్రాన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ వి. రఘునాథ రెడ్డి వారు చెల్లించవలసిన బకాయి రూ.1,07,45,881.66/- మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 31.07.2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 31.07.2023, ఉ॥ గం. 10.30 ని.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0000628 కి తేది 28.07.2023, సా. 5.00 గం. లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

నెల్లూరు సిటీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-I, వివిఆర్ గార్డెన్ లే-అవుట్, పొద్దలకట్ట ఏరియా, సర్వే నెం. 48/ఎ, 48/బి, ప్లాట్ నెం. 13,14,15 నందు ఖాళీ స్థలం. డీడ్ ప్రకారం హద్దులు: ఉత్తరం: ప్లాట్ 16 స్థలం, దక్షిణం: యేటికట్ట శివయ్య గారి భూమి, తూర్పు: ప్లాట్ నెం. 12,11,10 స్థలం, పడమర: 30' 0" అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు. వాస్తవికంగా హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు. ఈ హద్దులలో 58.76 అంకణములు లేదా 470.11 చ॥గ॥లు ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 11,75,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 1,18,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించవలెను. ఫోన్: 0861-2326537, 2327513, సెల్: 8331015722. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సీ1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 19.06.2023, ప్రదేశం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank నెల్లూరు మెయిన్ బ్రాంచ్ (0628), జొన్నలగడ్డ వారి వీధి, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 0861-2326537

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీమతి బొబ్బ జయలక్ష్మి, భర్త: రాధా కృష్ణా రెడ్డి వారు చెల్లించవలసిన బకాయి రూ.47,43,479.80/- మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 24.07.2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24.07.2023, ఉ॥ గం. 10.30 ని.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0000628 కి తేది 21.07.2023, సా. 5.00 గం. లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీసు, కృష్ణపట్నం గ్రామం, సర్వే నెంలు. 661/1, 661/2, 661/3, 661/4, 661/5, 661/6, 661/7 మరియు 661/8, "కె వి పోర్టు ఎవెన్యూ" లే-అవుటు నందు ఖాళీ ప్లాట్లు నెంలు.1,2,3 మరియు 4 యొక్క అస్తి హద్దులు: (1). రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1260/2013 ప్రకారం 267.111 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం.1: తూర్పు: ప్లాట్ నెం.2, దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుటు రోడ్డు, పడమర: రంగిశెట్టి రమేష్‌బాబు గారి ప్లాట్లు, ఉత్తరం: ప్లాట్ నెం.14. (2). రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1259/2013 ప్రకారం 267.111 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం.2: తూర్పు: ప్లాట్ నెం.3, దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుటు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.1, ఉత్తరం: ప్లాట్ నెం.13. (3). రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1261/2013 ప్రకారం 267.111 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం.3: తూర్పు: ప్లాట్ నెం.4, దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుటు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.2, ఉత్తరం: ప్లాట్ నెం.12. (4). రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1258/2013 ప్రకారం 267.111 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం.4: తూర్పు: ప్లాట్ నెం.5, దక్షిణం: 33 అ॥ల వెడల్పు లే-అవుటు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.3, ఉత్తరం: ప్లాట్ నెం.11

రిజర్వు ధర: రూ. 10,89,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 1,08,900/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు మెయిన్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించవలెను. ఫోన్: 0861-2326537, 2327513, సెల్: 8331015722. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సీ1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 19.06.2023, ప్రదేశం: నెల్లూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్